

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 17 జూలై 2025 7 పేజీలు






# వానల కోసం రైతుల ఎదురుచూపులు



## - దంచి కొడుతున్న ఎండలు
## - ఆగమవుతున్న రైతులు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

జూన్ నెల గడిచి జూలైలోకి అడుగుపెట్టిన చినుకు పడితే బంగారంలా మారింది. రైతులు వాన కాలం వ్యవసాయ పనులకు సమాయత్తం అయినప్పటికి వాన చినుకు పడక రైతులు దిగాలుపడుతున్నారు. దీని వల్ల ఈసారి వానకాలం పంటలు నెల రోజులు వెనుకబడి పోయే దుస్థితి నెలకొంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కూడా గతంలో సాధారణ వర్షపాతం కంటే ఈసారి 75 శాతం వర్షపాతం వెనుకబడిపోయింది. దీని వల్ల రైతులు ఒక నెల రోజులు వానలు లేక వెనుకబడి పోగా, మరో వైపు ఎండాకాలం తలపించేలా ఎండలు దంచి కొడుతూ ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. 2లో

### టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో
# అందరూ భాగస్వాములు కావాలి

## - సమిష్టి కృషితోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యం
## - తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
## - టీ.బీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

క్షయ వ్యాధి రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టీ.బీ ముక్త్ భారత్ అబియాన్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రాష్ట్ర గవర్నర్ బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, సమిష్టి కృషితోనే సమగ్ర ప్రగతి కల సాకారంఅవుతుందని, ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం అధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అన్ని వర్గాల వారు




తోడ్పాటుగా నిలువాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరు తమకంటూ (మిగతా 2లో)

# రవాణా శాఖ చెక్‌పోస్ట్‌పై ఏసీబీ దాడులు

## - నెలరోజులలో రెండో సారి
## - 68 వేల రూపాయలు, 39 సెల్ ఫోన్లు స్వాధీనం
## - ఏసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ వెల్లడి

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి





### ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు
# ఇసుక, మొరం అనుమతి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక అవసరం పడినప్పుడు పంచాయతీ సెక్రెటరీకీ దరఖాస్తు సమర్పించిన లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



# వానల కోసం రైతుల ఎదురుచూపులు

**సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

గతేడు వర్షాకాలంలో వర్షాలు సమృద్ధికి మించి అత్యధిక వర్షపాతం నమోదయి అక్టోబర్ వరకు వానలు కురిసి నేల తల్లి మురిసిపోయింది. పైగా వద్దన్నా కురిసిన ఏకధాటి వర్షాల వల్ల కూడా అనేక రోగాలు సోకి పంటలు నష్టపోగా, అత్యధిక వర్షపాతం వల్ల నీటిలో మునిగి పంటలకు తీవ్ర నష్టానికి గురయ్యారు. గత యాసంగి లో కూడా ఆలస్యంగా వేసిన పంటలతో పాటు అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. మిగిలిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లోకి తరలిస్తే ఆకాల వర్షాలు రైతన్నను వెంటాడాయి. ఈ వాన కాలంలో కూడా సకాలంలో వర్షాలు పడక పోవడం వల్ల రైతాంగం మళ్లీ వానల కోసం ఎదురుచూపులు మొదలయ్యాయి. ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను దుక్కు దున్నిన ప్పటికి, మూడు రోజులు మురిపించిన వానలు మళ్ళీ జాడ లేకుండా పోవడంతో ఎండలు ముదిరిపోయి వరి నారు కాస్త నాటుటకు ఆలస్యం అయ్యే పరిస్థితిలో నెలకొన్నాయి. ప్రభుత్వం ఒకవైపు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలను వేసుకోవాలని సూచించినప్పటికీ ముఖ్యంగా వరి పండించే రైతులతో పాటు కూరగాయల సాగుపై కూడా ఈ ప్రభావం చూపుతోంది. మబ్బు, మేఘాలు వచ్చి పోవడమే తప్ప వాన కురువకపోవడం వల్ల జూలై నెలలో కూడా వేసవికాలం తలపిస్తోంది. రుతుపవనాల ఆలస్యం ఆపై మంద కొడి పరిస్థితుల్లో దంచి కొడుతున్న ఎండలకు తోడు ఉక్కపోత వల్ల ప్రజలు సతమతమవు తున్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏదైనా ప్రతిభను కలిగి ఉంటారని, దానిని సమాజ ప్రగతి కోసం వినియోగించాలని, దీనిని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని అన్నారు. సామాజిక, సాహితీ, సేవా, క్రీడా తదితర అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, తమతమ రంగాల ద్వారా ఆయా మాధ్యమాలను ఉపయోగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన జిల్లాకు చెందిన మలావత్ పూర్ణ, గుగులోత్ సౌమ్యలను టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ లుగా వ్యవహరించాలని గవర్నర్ కోరారు. కవులు, రచయితలు తమ రచనల ద్వారా, కళాకారులు ప్రదర్శనల ద్వారా ప్రజలను టీ.బీ నిర్మూలన దిశగా చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, రెడ్ క్రాస్ సొసైటీ చక్కటి సమన్వయం ఏర్పర్చుకుని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ నిర్మూలనకై చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో స్థితిగతులు, భౌగోళిక స్వరూపం, ప్రాముఖ్యతల గురించి ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ దృష్టికి తెచ్చారు. క్షయ వ్యాధి నిర్మూలన చర్యలలో భాగంగా హై రిస్క్ గ్రూప్ లో ఉన్న వారందరికీ స్క్రీనింగ్, ఎక్స్ రే చేయిస్తున్నామని, టీ.బీ లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విరివిగా ఎక్స్ రే పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో టీ.బీ పేషంట్లకు పోషకాహార కిట్లను అందిస్తున్నామని అన్నారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. క్షయ నిర్మూలన కోసం విశేషంగా చేసిన కృషి వల్ల 2022-23 సంవత్సరానికి గాను జిల్లాకు గోల్డ్ మెడల్ దక్కిందని అన్నారు. తలసేమియా బాధితులకు అవసరమైన బ్లడ్ యూనిట్లను రెడ్ క్రాస్ ద్వారా సమకూరుస్తున్నామని, వృద్ధుల కోసం రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగంల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు, విస్తృత సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణను గుర్తిస్తూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ, క్షయ నివారణలో నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని సూచించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ చెక్ పోస్ట్‌పై ఏసీబీ దాడులు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అవినీతి నిరోధక శాఖ అధికారులు జాతీయ రహదారి 44 పై ఉన్న పొందుర్తి ఆర్టీఏ చెక్ పోస్ట్ పై దాడులు జరిపారు. బుధవారం ఉదయం 9 నుండి నిజామాబాద్ రేంజ్ ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులుచేశారు. గత నెల 26న జిల్లాలోని మద్నూర్ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఆకస్మిక తనిఖీ లలో చెక్ పోస్ట్ వద్ద అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సామ్ రిచర్డ్ సన్ మరో ప్రైవేట్ వ్యక్తి శివకుమార్ వద్ద ఆఫీస్ ఫైల్లలో నగదు లభించిందని ఏసీబీ అధికారులు తెలిపారు. లారీలు ఇతర వాహనాల డ్రైవర్ల వాహనాలను చెక్ పాయింట్ వద్ద ఆపి, ఐదుగురు ప్రైవేటు వ్యక్తి డబ్బులు వసూలు చేస్తున్నారని వాహనాలు పాస్ కావడానికి డబ్బులు తీసుకుంటున్నారని, దీర్ఘకాలంగా చెక్



పాయింట్ వద్ద వాహనాలు పాస్ కావడానికి మాములు వసూలు చేస్తున్నారన్నారు. చెక్ పోస్ట్ వద్ద వసూలు చేస్తున్న ఐదుగురు ప్రైవేట్ వ్యక్తులలో నలుగురు వ్యక్తులను గుర్తించామన్నారు. చెక్ పోస్ట్ వద్ద మొత్తం 53 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. 68 వేల రూపాయల నగదు, 39 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. రవాణా శాఖ అధికారులు కావాలని విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రైవేటు వ్యక్తులు లారీలు ఇతర వాహనాల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు.విచారణ అనంతరం తదుపరి చట్టపర చర్యల కోసం పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు సిబ్బంది డబ్బులు ,లంచాలు అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని ఏసీబీ అధికారులు తెలిపారు. 9440446106 వాట్సప్ ,సోషల్ మీడియా , ఫేస్బుక్, ట్విట్టర్ల లో కూడా లంచాల కోసం డిమాండ్ చేస్తే ఫోన్ చేయాలన్నారు.లంచాలు ఇవ్వడం తీసుకోవడం నేరమన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ల కు వాట్సాప్ నెంబర్ల కు లంచాలు అడిగిన వారి గుర్చి పై సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తో పాటు ఇన్స్పెక్టర్లు నాగరాజ్ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**సూర్య- మోపాల్**

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి స్మశాన వాటిక వద్ద యువకుడు అనుమానస్పదస్థితి లో మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. గుర్తు తెలియని 25 సంవత్సరాల యువకుడు మత్తులో బోర్ల పడి మృతి చెంది ఉంటాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మద్యం మత్తులో పడి చనిపోయాడా, లేక కల్లు మత్తు కారణంగా చని పోయాడా, ఇంకా విషయాలు తెలియ రాలేదు. యువకుడి ఆచూకీ తెలిస్తే గాని విషయం బహిర్గతమయ్యే అవకాశం లేదని పోలీసులు తెలిపారు.సంఘటన స్థలాన్ని ఫోర్త్ టౌన్ ఎస్సై శ్రీ కాంత్ సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ఇసుక, మొరం అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, తాసిల్దార్స్, ఎంపీడీవోస్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇసుక రవాణా గురించి ఎంపీడీవోలకు, పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుంది ,రవాణా ఏర్పాటు లబ్ధిదారులే చేసుకోవాలి అని అన్నారు. అంతేకాక ఇసుక లభ్యత లేనట్లయితే పక్క మండల నుంచి ఇసుకను పొందవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొరం అవసరమైన వారు పంచాయతీ కార్యదర్శి సిఫారసుతో ట్రాక్టర్కు 300 చొప్పున టిప్పర్ కు 1200 చొప్పున డిడి రూపంలో చెల్లించి మొరం అనుమతి పొందవచ్చు అని అన్నారు.తదుపరి అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వారిని స్థానిక అవసరాల నిమిత్తం ఇసుక కొరకు 5 ప్రదేశాలలో కిష్టాపూర్, హాసుగుల్, కుర్ల,ఖతగావ్, శెట్లూర్ లకు పర్యావరణ అనుమతులకు తగు చర్యలకు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇట్టి ఇసుక రవాణాపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలు, ఏడి మైన్స్ కు ఆదేశాలుఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్స్ వాడ కిరణ్మయి, పి.డి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి ,తదితరులు అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.వాలియా జిల్లాకలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ కు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.గతంలో డాక్టర్ బి వాలియా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ గా పనిచేసి ప్రమోషన్పై కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలను నడిపిస్తూ నూతన భవనాల నిర్మాణ పనులను పర్యవేక్షించాలని అంతేకాకుండా మెడికల్ విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందించాలని ఆయన సూచించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ తో పాటు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఆయిల్ ఫాం పంటపై ఆసక్తి పెంచుకోవాలి

**సూర్య, బోధన్**

రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి పెంచుకోవాలని, తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు వచ్చే ఆయిల్ ఫామ్ విరివిగా వేసి లాభాలు గడించాలని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇతర పంటలాగా చీడపీడల బాధలు దీనికి ఉండవు అన్నారు. నీటితో ఈ పంటను సాగు చేయవచ్చని సూచించారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంటకు ఎంతో ఇస్తున్నారని అన్నారు. 200 రూపాయలకు ఇచ్చే ఒక మొక్కను కేవలం 20 రూపాయలకే అందజేస్తున్నారని అన్నారు. ఎలాంటి నేలలోనైనా ఈ పంటను సాగు చేయవచ్చని అన్నారు. జిల్లా ఉద్యానవన పంటల అధికారిని భారతి, ఇతర ఉన్నతాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. రైతు సదస్సులో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సమన్వయ సమితి సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, వివిధ మండలాల నుండి వచ్చిన ఆదర్శ రైతులు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి సీతక్క

## - మంత్రిని ఘనంగా సన్మానించిన సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

15 తారీకు రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ సిబ్బందిని సన్మానించిన ఇన్చార్జి మంత్రి సీతక్క మరియు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంచార్జ్ మంత్రిగా మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన సీతక్కను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ గారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తి కావడంతో కార్యాలయంలో ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేశారు కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చారు, ఈ సందర్భంగా షబ్బీర్ అని మాట్లాడుతూ మా తండ్రి మహమ్మద్ మాసూమ్ 1980లో కామారెడ్డి గ్రామ పంచాయతీ సభ్యుడుగా ఉన్నప్పుడు మా నివాసంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత దీనినే జిల్లా కార్యాలయంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యాలయానికి దివంగత మాజీ ప్రధాని పీవీ



నరసింహారావు రావడం మరియు సమావేశం నిర్వహించడం జరిగింది పి.వి.నరసింహారావు, తోపాటు ముఖ్యమంత్రులు కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్, సిద్ధరామయ్య, రోశయ్య,రేవంత్ రెడ్డి,గులాం నబీ ఆజాద్,అశోక్ కుమార్ చౌహాన్,సుశీల్ కుమార్ షిండే, శివ శంకర్ గవర్నర్ 1980 తర్వాత నియమితులైన పిసిసి అధ్యక్షులు అందరూ మరియు AICC నాయకులు, కేంద్ర మంత్రులు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ మహామహులు అందరూఈ కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేయడం విశేషం అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యాలయంలో గత 35 సంవత్సరాల నుండి సేవలందిస్తున్న కార్యాలయ కార్యదర్శి . లక్క పతిని గంగాధర్.తో పాటు సహాయ సిబ్బంది మల్లయ్య, రజాక్ లకు మా చేతుల ద్వారా సన్మానం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.కార్యాలయంలోని ఫోటో గ్యాలరీ చూస్తుంటే ఎంతో ఆనందం అనిపించింది అన్నారు.ఈ కార్యాలయం మాకెంతో కలిసి వచ్చిందని రేవంత్ రెడ్డి గారు ఎన్నికలు ముఖ్యగానే ఫలితాలు రాకముందు ఇక్కడినుండే మా ప్రభుత్వం ఏర్పడుతుంది డిసెంబర్ 9వ తారీఖు నాడు ప్రమాణస్వీకారం మహోత్సవానికి ప్రజలందరూ రావాలని ప్రకటించడం జరిగిందన్నారు.ఇదే కార్యాలయం నుండి బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ చేసి ఎన్నికల హామీగా ప్రకటించి ఈ రోజు అమలు చేయడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి మరియు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మాకు కలిసి వచ్చిన కార్యాలయం అన్నారు.

# స్కూలు పిల్లలకు తృటిలో తప్పిన ప్రమాదం

**- బాల్కొండలో షాపులో సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ - పాఠశాలను అనుకుని నిబంధనల విరుద్ధంగా షాపులు**

**- పాఠశాలను అనుకుని నిబంధనల విరుద్ధంగా షాపులు -మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు**

**- ఘటనపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో సోమవారం నాడు ఒక ప్రైవేట్ పాఠశాలకు ఆనుకొని ఉన్న దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు దగ్గరలో ఎలాంటి దుకాణాలు గానీ ఇంకా ఏ సముదా యాలు కూడా ఉండడానికి వీల్లేదు. కానీ ప్రైవేట్ స్కూల్ యజమాన్యం వారి సొంత స్థలంలో రకరకాల పెట్టుకొని వ్యాపారాన్ని కొనసాగి స్తున్నారు దీనివల్ల సోమవారం నాడు రాత్రి అగ్రి షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. వందలాదిమంది విద్యార్థులు ఉండే w ఆనుకొని హార్డ్ వేర్ షాపు ఉండడం వల్ల ప్రమాదం పాఠశాల సమయం వేళలో ఈ షార్ట్ సర్క్యూట్ జరిగినట్లయితే ఘోర ప్రమాదం జరిగి ఉండేదని అప్పుడు అక్కడ విద్యార్థుల పరిస్థితి ఏంటని వారి భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పాఠశాల యజమాన్యం వ్యాపారం మీద దృష్టి తప్ప విద్యార్థుల మీద దృష్టి లేనట్లుగా కనపడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్యాశాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో ఊగిసలాడుతూ పాఠశాల నిబంధన ప్రకారం ఉందా లేదా అనేది కూడా పట్టించుకోకపోవడం శోచనీయమని ఇలాంటి ప్రమాదాలు జరగడం వల్ల విద్యార్థుల ప్రాణాలకు రక్షణకు లేకుండా పోయేదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవో తనిఖీ చేయవలసిన అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి పాఠశాలలను విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం సరైనది కాదని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,

**నిబంధనలకు వ్యతిరకంగా ఉన్న స్కూలు పై చర్యలు తీసుకోవాలి**

**( పి.అనిల్, జిల్లా పిడియస్ యు ఉపాఅధ్యక్షుడు ) :**

నిబంధనకు వ్యతిరేకంగా శాంభవి పాఠశాల యాజమాన్యం డబ్బుకి ఆశ పడి ప్రైవేటు షాపులను నడపడం పట్ల యాజమాన్యం పై విద్యాశాఖ అధికారులు తప్పకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు మంజూరు చేసేటప్పుడే నియమనిబంధనలకు పాఠశాలకు ఉందా లేదా చూసుకుని ఇవ్వాలని అన్నారు.

## బహుజన అలైబలై సభకు పోచారంకు ఆహ్వానం

**సూర్య -బాన్సువాడ రూరల్**



కామారెడ్డి బహుజన అలైబలై సభకు విచ్చే యాలని రాష్ట్ర వ్యవ సాయ సలహా దారులు బాన్సువాడ శాసనస భ్యులు పోచారం శ్రీని వాస్ రెడ్డి నీబుధవారం బాన్సువాడలో జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ బృందం ఆహ్వానించారు. ఆల్ఇం డియా అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఈనెల 27 న కామారెడ్డి లోని కళాభారతిలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలై బలై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటాబట్టెంకిబాలరాజు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, రాష్ట్ర కార్యదర్శి నెర్రె నర్సింహులు, డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు గైనరవి ,డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు,మాజీ సర్పంచులు సాయిలు, తాడ్కోల్ రాజు, మండల అంబేత్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మామిడి భూమయ్య, మిర్జాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ,ఇబ్రహీంపేట్ సాయిలు, పోచయ్యబోండ్ల ఎస్ఎస్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి బోన్ల రాజశేఖర్ ,చంద్రం, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో యజ్ఞ హెూమ కార్యక్రమం

**సూర్య రెంజల్**



శ్రీ సీతా రామ చంద్ర స్వామి విగ్ర ప్రతిష్టాపన మహెూత్సవాన్ని పుర స్కరించుకొని రామా లయంలో 41 రోజు పర్వ దినం సందర్భంగా యజ్ఞ హెూమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామం లో గల శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయంలో గత నెలలో విగ్ర ప్రతి ష్టాపన మహెూత్సవాన్ని వేద పండి తుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహి ంచారు. విగ్ర ప్రతిష్టాపన సమయం లో చేసినటువంటి యజ్ఞం, పుష్ప,ఫల ధాన్య కార్యక్రమాలను పూర్తి చేసిన సందర్భంగా ఆలయ విగ్రహ ప్రతిష్టా పన 41 రోజులు పూర్తి కావడంతో యజ్ఞ హెూమాన్ని వేద పండి తుల చేత శ్రీ సీతారామ చంద్ర స్వామికి ఉదయం నుండి అభిషేకాలు, అలంకరణలు చేపట్టారు. అనంతరం యజ్ఞం హెూమం నిర్వహించి పూర్ణాహుతి చేపట్టా రు. భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లచ్చువార్ నితిన్, కోశాధికారి చంద్రశేఖర్, ఆలయ కమిటీ నిర్వాకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కామారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, మెమోరాండం వినతి

**సూర్య రాజంపేట**



వర్షాకాలంలో వ్యాధులు విస్తరిం చకుండా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని, మండల ఆసుప త్రుల్లో మందులు, డాక్టర్ల కొరతను తక్షణమే తీర్చాలని ప్రగతిశీల మహిళా సంఘం (POW) నిజామాబాద్ రూరల్ – కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షురాలు పి. రామ డిమాండ్ చేశారు. బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మెమోరాండం అందజేశారు. డెంగ్యూ, టైఫాయిడ్, విరో చనాలున్న రోగులకు సరైన చికిత్స లేక పోతున్నందున ప్రభుత్వ హాస్పి టళ్లలో టెక్నీషియన్లు, ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్తెమ్మ, పద్మ, అనిత, పుష్పలత, లత. పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ విద్యాభివృద్ధికి తోడ్పడుతుంది

**-కాంప్లెక్స్ ప్రదనోపాద్యాయురాలు వసుధ**

**సూర్య,లింగంపేట్**



విద్యార్థులకు కంప్యూటర్ పై పరిజ్ఞానం ఉండేందుకు కంప్యూటర్ ల్యాబ్ ఉపయోగ పడుతుందని శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ అన్నారు.ఆమె బుధవారం లింగంపేట్ మండలం లోని శెట్పల్లి కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల శెట్పల్లి సంగారెడ్డిలో ఎక్సెల్ ఎవన్ ల్యాబ్ ను ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ పైన నాలెడ్జ్ పెరిగే విద్యార్థి అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని దాంతో విద్యార్థులకు పాఠ శాలపై మక్కువ పెరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు పని కుమార్ రాజ్,స్టేట్ రిసోర్స్ పర్సన్ అఖిల్,జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషయ్య, ఉపాధ్యాయ బృందం మమత, సౌమ్య,సిఆర్పి రాజు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

**సూర్య రెంజల్**

ఆర్టీసీ బస్సు కిందపడి తీవ్రమైన గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కదా మేరకు వివరాల్లోకి వెళ్తే మంగళవారం రోజున బోర్గం గ్రామంలో బస్సు దిగుతున్న సమయంలో చీర బస్సు డోర్ కు తట్టుకొని కిందపడదంతో ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సును ముందుకు తీయడంతో వెనుక టైరు వృద్ధురాలి కాలుపై నుండి వెళ్లడంతో తీవ్రమైన రక్తస్రావం, కాలు విరిగిపోవడంతో చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు. వృద్ధురాలి అల్లుడు రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు ఆర్టీసీ బస్సు నంబర్ టీజీ16జెడ్0050 డ్రైవర్ జయరాజు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు కొనసాగుతున్నాయి .మండల కేంద్రంలో 67 ఇండ్లు మంజూరు కాగా 10 ఇండ్లు బేస్మిట్ లెవెల్ 30 మార్కుపుట్ మిగతావి ముగ్గులు వేయాల్సి ఉందని మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాములు తెలిపారు .మండలంలోని ఆయా గ్రామా ల్లో ఇండ్లను మంజూరు చేయిం చిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహినుద్దీన్, కార్యదర్శి మల్లేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి ,గోపీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**

సూర్య-బాన్సువాడరూరల్

రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగాబలోపేతం చేయడమే ప్రభుత్వలక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో బాన్సువాడ అర్బన్, రూరల్, బీర్కూర్, నసురుల్లా బాద్ మండలాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురో గతి పై, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి ప్రజాప్రతి నిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లా డారు. మహిళలకుచేయూతనివ్వడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. డాక్వా మహిళల కు వడ్డీ లేని రుణాలు, ఎలక్ట్రిక్ బస్సులు, పెట్రోల్ బంకులు అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు, ఎమ్మార్వో వరప్రసాద్, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, మోహన్ నాయక్, యండి. దావూద్, నార్ల ఉదయ్ ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సభను విజయవంతం చేయాలి

సూర్య- నవీపేట్



ఈనెల 18న నిజామాబాద్ లక్ష్మీ కల్యాణ మండపంలో చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మండల కేంద్రంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా చేయూత పెన్షన్ 2 వేల నుంచి నుంచి 4 వేలు, వికలాంగుల పెన్షన్ 4 వేల నుంచి 6 వేలు, కండరాలు క్షీణించిన వారికి 15 వేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని. హామీ ఇచ్చి 2 సంవత్సరాలు దగ్గర పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ అంశాన్ని ప్రజల ముందు ఉంచడానికే ఈనెల 18న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అన్ని సామాజిక పెన్షన్ దారుల, వికలాంగుల మరియు బీడీ కార్మికుల సమావేశం నిజామాబాద్ లక్ష్మీ కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి పెన్షన్ దారులు వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భయ్య సతీష్ కుమార్, గంగాధర్ పంతులు, జ్ఞానేశ్వర్, గోవింద్, ఎంఎస్పి నాయకులు చింతల సాయన్న, సంతోష్, చరణ్, అరుణ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల విస్తృత తనిఖీలు

సూర్య పిట్లం



పిట్లం మండలంలోని అన్ని గ్రామాల కల్లు దుకాణాలను విస్తృతంగా తనిఖీలు చేయడం జరిగిందని, బిచ్కుంద ఎక్సైజ్ సీఐ డీ. సత్యనారాయణ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ, పిట్లం మండలంలోని బొల్లక పల్లి, మద్దెల చెరువు, గౌరారం, రాంపూర్, గ్రామాలలో కల్లు దుకాణాలు లైసెన్స్ లో చూపిన ప్రవేశంలో అమ్మకుండా, వేరే ప్రదేశంలో విక్రయాలు జరుపుతున్నారని, వీరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలోని కల్లు దుకాణాల నిర్వాహకులు ఏలాంటి తప్పిదాలు చేయరాదని, కల్తీకల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లైసెన్సు దుకాణాలలో మాత్రమే కల్లు విక్రయించాలని లైసెన్సు లేకుండా కల్లు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. బిచ్కుంద సర్కిల్ పరిధిలోని అన్ని మండలాలు అనగా మద్నూర్, బిచ్కుంద ,డోంగ్లి ,జుక్కల్ ,పెద్ద కొడపగల్ ,పిట్లం మండలాలలో తనిఖీలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కల్లు విక్రయిదారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడరాదని, కల్లును నిర్దిష్టంగా పద్ధతి ప్రకారం తయారు చేయాలని, అలా కాకుండా విచ్చలవిడిగా మందులు కలుపుతూ విక్రయిస్తే, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## హేమోఫిలియా అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ మోహిద్

సూర్య,లింగంపేట్



హేమోఫిలియా సొసైటీ హైదరా బాద్ చాప్టర్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన హేమోఫిలియా అవగాహన సదస్సు హైదరాబాదులోని అబిడ్స్ ఎస్బిఐ కాన్ఫరెన్స్ హాల్లో బుదవారం ఇంటస్ ఫౌండేషన్ వారిచే ఉచిత ఫ్యాక్టర్ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ మోహిద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యులు హాజరు కావడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డా:పామేలా నారాయణ్ ఫిజియోథెరపీ అంశాలపై అవగాహన కల్పించగా డాక్టర్ రాధిక హీమోఫీలియా నిర్వహణపై విలువైన సూచనలు ఇచ్చారు. ఉచిత ఫ్యాక్టర్లు పంపిణి చేసిన ఇంటస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవా దములు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్,సొసైటీ పెద్దలు హేమంత్,రామకృష్ణ పాల్గొనడం జరిగిందన్నారు.

## బాలికల పాఠశాలను సందర్శించిన సేవ్ ద గర్ల్ చైల్డ్ బృందం



పిట్లం

మండల కేంద్రం అయిన పిట్లం ప్రభుత్వ బాలికల పాఠశాలను బుదవారం హైదరాబాద్ కు చెందిన సేవ్ ద గర్ల్ చైల్డ్ బృందం సభ్యులు సందర్శించారు. పిట్లంకు చెందిన చంచల్ గూడ జైలు సూపరిండెంట్ శివకుమార్ నిర్వహణలో ఈ సంస్థ పనిచేస్తోంది. పిట్లం ప్రభుత్వ బాలికల పాఠశాలను సేవ్ ద గర్ల్ చైల్డ్ సంస్థ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుమన్నారు. పాఠశాలకు పెయింట్ బెయ్యడంతో పాటు, పిల్లలకు సంబంధించిన పలు వస్తువులను అందిస్తామన్నారు. అనంతరం వారు పాఠశాల సిబ్బందితో పాఠశాల వివరాలు, పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమ ంలో హైదరాబాద్ సేవ్ ద గర్ల్ చైల్డ్ సంస్థ సభ్యులు డా. స్రవంతి, శరణ్య, గీతానంద్, స్వప్న రాగి, రమేశ్ బాబు, జి. హరి ప్రకాశ్, ప్రదీప్ రెడ్డి, నాగేంద్ర. వంశీకృష్ణ, రాజేంద్ర పల్నాటి. మండల విద్యాధికారి దేవ్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారావు, ఉపాధ్యాయులు హనుమా గౌడ్, రాజు, జరీనా, సరిత, స్వరూప, సంధ్యారాణి, సుబద, లలిత, సారిక, అనిత, స్నేహ. ప్రియాంక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే

సూర్య- నవీపేట్



గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ యొక్క సమావేశంలో మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీవో నాగనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బాలు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు బుధవారం రోజున తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారిచే అర్థశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీలో అందుకోవడం జరిగింది. రక్తదానంలో చేసిన సేవలకు గాను గతంలో తమిళ్ సై సౌందర్య రాజన్ చే ఒక బంగారు,రెండు వెండి పథకాలను కూడా అందుకోవడం జరిగింది. అర్థశాస్త్రంలో డాక్టరేట్ సాధించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు,రిజిస్టర్ యాదగిరి,సూపర్వైజర్,అసోసియేట్ ప్రొఫెసర్ పాత నాగరాజు,ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,సహాయ ఆచార్యులు డాక్టర్ పున్నయ్య,డాక్టర్ సంపత్,డాక్టర్ స్వప్న,డాక్టర్ దత్తహరి,డాక్టర్ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వం ఫిల్డ్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలి

**-వారంతపు మీటింగ్ బహిష్కరణ చేసిన ఎఫ్ఏలు**

**-సమస్యలు పరిష్కరించకపోతే నిరసనలు ఉధృతం చేస్తాం**

సూర్య,లింగంపేట్



ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతు బుదవారం వారంతపు మీటింగ్ ను ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు బహిష్కరణ చేసి ఎంపీడీవోకు మెమొరాండం ఇచ్చారు.లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాలి చాలని వేతనాలతో తమ కుటుంబాలు దీనస్థితిలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా ఉపాదిహామీ పథకంలో పని చేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో పర్మనెంట్ చేస్తామని హామీ ఇస్తూ మేనిఫెస్టో పెట్టడం జరిగిందన్నారు.నాలుగు నెలలుగా తమకు జీతాలు ఇవ్వక పోవడంతో కుటుంబాల పరిస్థితి దీనస్థితిలో ఉన్నాయని అన్నారు.పని ఒత్తిడి తట్టుకోలేక రాష్ట్రంలో 50 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు గుండె పోటుతో మరణించారన్నారు.వారి కుటుంబాలకు ప్రభుత్వం కనీస భరోసా ఇవ్వలేక పోయిందని దుయ్యబట్టారు.నాలుగు నెలలు వేతనాలు విడుదల చేయక పోవడంపై నిరసిస్తూ వారాంతపు మీటింగ్ ను బహిష్కచడం జరిగిందన్నారు.తమ ఆమీలను ప్రభుత్వం నెరవేర్చకపోతే వివిధ రూపాల్లో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడదమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు శివరాం నాయక్,పవన్,కాళిదాస్, సాయగౌడ్, చందు,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బ్యాంకుల భద్రతపై మేనేజర్లకు అవగాహన

సూర్య- బిక్కనూర్



మండల కేంద్రంలోని స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల బ్యాంకుల భద్రతపై బ్యాంకు మేనేజర్ లకు, సిబ్బందికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ల ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఏటీఎం కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,బ్యాంకులలో అత్యవసరంగా ఏర్పాటు చేస్తే అలారం పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని వివరించారు. అనంతరం ప్రజా భద్రతా చట్టం కింద బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేశారు. భద్రత చర్యలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్.ఐ ఆంజనేయులు, బీబీపేట్ ఎస్.ఐ.ప్రభాకర్, దోమకొండ ఎస్.ఐ. స్రవంతి,సర్కిల్ పరిధిలోని అన్ని మండలాలలో ఉన్న అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు

# పోక్సో చట్టంపై అవగాహన తప్పనిసరి

**సూర్య, నాగిరెడ్డిపేట్**

విద్యార్థులు మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్సై ఐరేని అగస్త్య భార్గవ్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోక్సో చట్టం, మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని పోక్సో చట్టం ద్వారా ఎటువంటి శిక్షలు అమలుతావుతాయన్న




దానిపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బాలికలపై పై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు పోక్సో చట్టాన్ని ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల అవగాహన కల్పించారు. పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, 18ఏళ్ల లోపు వయసు గల పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి హాని చేయడంతోపాటు జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చిన్న కొడప్ గల్ లో మిషన్ భగీరథ నీళ్లు
## రోడ్డు పై రాకపోకలకు ఇబ్బందులు

**సూర్య పిట్లం**



పిట్లంమండలంలోని చిన్న కొడపగ ల్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అస్తవ్యస్తంగా మారిందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరుచు నీళ్లు లీకేజీ అవుతూ రోడ్డుపైన ప్రవహిస్తుండటంతో రాకపోగాలకు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బురద రోడ్డుపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంతంపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏ ఎస్ పి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి లో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను బుధవారం అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు తమ సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, ప్రతి గ్రామంలో గ్రామస్తులు దాతల సహకారం తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాల నివారణ అరికట్టవచ్చని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న అరికట్టవచ్చని, ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని వివరించారు. అనంతరం గ్రామస్తులకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కిషన్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాలను
## తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం రోజు కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం తనిఖీ చేశారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కళాశాలలో అందుతున్నటువంటి సేవలను బోధన పద్ధతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న కళాశాల తరగతి గదులను పరిశీ లించారు. త్వరలోనే నూతన భవనం నిర్మిస్తామని ఆయన తెలిపారు. తరగ తి నిర్వాహనకు సంబంధించి కళాశాల అధ్యాపకులతో మాట్లాడి రిజిస్టర్లను తనిఖీ చేశారు ఉపాధ్యాయులు బోధిస్తున్నటువంటి పద్ధతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు చంద్రశేఖర్, రంజిత్, సౌమ్య, సతీష్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో
## మద్యం సేవిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురిపై పిటికేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు, మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో మండల పరిధిలోని కన్నా రెడ్డి, బొల్లారం, గ్రామాల బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులపై పిటికేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇతరులకు ఇబ్బందికరంగా మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లా కలెక్టర్ చే డిజిటల్
## ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రభుత్వ శాఖలు ప్రైవేట్ సంస్థలు మరియు విద్య సంస్థల సమన్వయంతో ఉద్యోగార్థులకు మరియు ఉద్యోగదారులకు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి గారిచే ప్రారంభింప బడిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి అఫ్ తెలంగాణ (DEET). DEET అనే అప్లికేషన్కు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ గారి చేత ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నాడు అనగా 16/07/2025 నాడు కలెక్టర్ గారి చేత కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మరియు DEET అనే అప్లికేషన్కు సంబందించిన పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని జిల్లా పరిశ్రమల కేంద్రం, రూమ్ నెంబర్ 122 నందు సంప్రదించగలరు.

## మొరం టిప్పర్లు పట్టివేత

**సూర్య- నవీపేట్**




అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలిం చామని ఎస్సై వినయ్ కుమార్ తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళ వారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఎడపల్లి మండలం జానకపేట్ నుండి నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామానికి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు జగ్గారావు ఫారం వద్ద రెండు టిప్పర్లను అదుపులోకి తీసుకొని విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. టిప్పర్లను నడుపుతున్న యజమానులు అయినా బోదాస రవి జానకంపేట్, బోదాసు వెంకటేష్ గుండారంకు చెందిన ఇద్దరు పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా మరో తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష

**సూర్య రెంజల్**

వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే ఈనెల 15వ తేదీన కందకుర్తి శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న సమయంలో మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఒకరు, రెంజల్ మండల కేంద్రానికి చెందిన మరో ఒకరికి టెస్ట్ నిర్వహించి, వారిని కోర్టులో హాజరు పరచగా రెండవ తరగతి జడ్జి శ్రీ శేష తల్ప సాయి ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రతిభను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**సూర్య పిట్లం**



పిట్లం కోల్కతాలో ఇటీవల జరిగిన ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్, ఆసియన్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పిట్లంకు చెందిన ప్రతిభ 6 బంగారు పతకాలు సాధించారు. అదేవిధంగా సెర్బియాలోని ప్రపంచ చెస్ బాక్సింగ్ ఛాంపియ న్షిప్కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గం, జహీరా బాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ బుధ వారం ప్రతిభను హైదరాబాద్లోని తన కార్యలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుల ధ్రువపత్రాల పరిశీలన
## అర్హులైన వారికి ఉపకరణాల అందజేత

**- అదనపు కలెక్టర్ వి విక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కొరకు వారి దుర్వా పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ధ్రువ పత్రాల పరిశీలన చేశారు. వికలాంగుల సంచాలకులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఏ రోజు వివిధ సహాయ ఉపకరణాల (స్కూటీ,బ్యాటరీ ట్రై సైకిల్, బ్యాటరీ ఆటో ,లాప్ టాప్,5g స్మార్ట్ ఫోన్ ) కొరకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల లకు వారి యొక్క ధ్రువ పత్రాలను అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ అధ్యక్షతన వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల గారు ,RTO శ్రీనివాస్ గారు మరియు వైద్య శాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలలో అధ్యాపకులను నియమించాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమి స్ట్రీ మరియు జూయా లజి అధ్యాపకులు లేకపోవడం తో విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వెంటనే రెండు సబ్జెక్టులకు అధ్యాపకులను నియమించాలని కోరు తూ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి రమాదేవికి టీజీవీపీ ఆధ్వర్యంలో బుధ వారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిజివీపీ మండల అధ్యక్షుడు దేవుని భరత్, వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, కళాశాల ప్రెసిడెంట్ విద్యాసాగర్, శ్రీనిధి,గాయత్రి తదితరులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com

గురువారం 17 జూలై 2025

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష

**సూర్య రెంజల్**

: వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే ఈనెల 15వ తేదీన కందకుర్తి శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న సమయంలో మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఒకరు, రెంజల్ మండల కేంద్రానికి చెందిన మరో ఒకరికి టెస్ట్ నిర్వహించి, వారిని కోర్టులో హాజరు పరచగా రెండవ తరగతి జడ్జి శ్రీ శేష తల్ప సాయి ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఘన స్వాగతం

**సూర్య- మోపాల్**



తెలంగాణ విశ్వవిద్యాలయం రెండో స్నాతకోత్సవానికి విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ఘన స్వాగతం లభించింది. కామాండెంట్ సత్యనారాయణ, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బెటాలియన్ ఆవరణలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మొక్కలను నాటారు. అంతకు ముందు ఏడో బెటాలియన్ పోలీసులు బ్యాండ్ ద్వారా గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. డిచ్ పల్లి మండలం లోని తెలంగాణ విశ్వావిద్యాలయం వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఉపాకులపతి ఆచార్య యాదగిరి రావు. కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి, స్వాగతం పలికారు. తెయూ రెండో స్నాతకోత్సవానికి విచ్చేసిన గవర్నర్ కు, విద్యార్థుల ద్వారా స్వాగతం లభించింది. గవర్నర్ రాక సందర్భంగా ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరగకుంట పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## సన్నాహాక సభను విజయవంతం చేయాలి

**సూర్య- నవీపేట్**

ఈనెల 18న నిజామాబాద్ లక్ష్మీ కల్యాణ మండపంలో చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మండల కేంద్రంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా చేయూత పెన్షన్ 2 వేల నుంచి నుంచి 4 వేలు, వికలాంగుల పెన్షన్ 4 వేల నుంచి 6 వేలు, కండరాలు క్షీణించిన వారికి 15 వేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని. హామీ ఇచ్చి 2 సంవత్సరాలు దగ్గర పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ అంశాన్ని ప్రజల ముందు ఉంచడానికే ఈనెల 18న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అన్ని సామాజిక పెన్షన్ దారుల, వికలాంగుల మరియు బీడీ కార్మికుల సమావేశం నిజామాబాద్ లక్ష్మీ కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి పెన్షన్ దారులు వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భయ్యా సతీష్ కుమార్, గంగాధర్ పంతులు, జ్ఞానేశ్వర్, గోవింద్, ఎంఎస్పి నాయకులు చింతల సాయన్న, సంతోష్, చరణ్, అరుణ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల విస్తృత తనిఖీలు

**సూర్య పిట్లం**

పిట్లం మండలంలోని అన్ని గ్రామాల కల్లు దుకాణా లను విస్తృతంగా తనిఖీలు చేయడం జరిగిందని, బిచ్కుంద ఎక్సైజ్ సీఐ డీ. సత్యనారాయణ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ, పిట్లం మండలంలోని బొల్లక పల్లి, మద్దెల చెరువు, గౌరారం, రాంపూర్, గ్రామాలలో కల్లు దుకాణాలు లైసెన్స్ లో చూపిన ప్రవేశంలో అమ్మకుండా, వేరే ప్రదేశంలో విక్రయాలు జరుపుతున్నారని, వీరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలోని కల్లు దుకా ణాల నిర్వాహకులు ఏలాంటి తప్పిదాలు చేయరాదని, కల్తీకల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లైసెన్సు దుకాణాలలో మాత్ర మే కల్లు విక్రయించాలని లైసెన్సు లేకుండా కల్లు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరిం చారు. బిచ్కుంద సర్కిల్ పరిధిలోని అన్ని మండలాలు అనగా మద్నూర్, బిచ్కుంద ,డోంగ్లి ,జుక్కల్ ,పెద్ద కొడపగల్ ,పిట్లం మండలాలలో తనిఖీలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కల్లు విక్రయిదారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడరాదని, కల్లును నిర్దిష్టంగా పద్ధతి ప్రకారం తయారు చేయాలని, అలా కాకుండా విచ్చలవిడిగా మందులు కలుపుతూ విక్రయిస్తే, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## జిల్లా కలెక్టర్ చే డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ శాఖలు ప్రైవేట్ సంస్థలు మరియు విద్య సంస్థల సమన్వయంతో ఉద్యోగార్థులకు మరియు ఉద్యోగదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి గారిచే ప్రారంభింప బడిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి అఫ్ తెలంగాణ (DEET). DEET అనే అప్లికేషన్కు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ గారి చేత ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నాడు అనగా 16/07/2025 నాడు కలెక్టర్ గారి చేత కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మరియు DEET అనే అప్లికేషన్కు సంబందించిన పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని జిల్లా పరిశ్రమల కేంద్రం, రూమ్ నెంబర్ 122 నందు సంప్రదించగలరు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే

**సూర్య- నవీపేట్**



గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ యొక్క సమావేశంలో మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీవో నాగనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వేతనాలు ఇప్పించాలి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు



**సూర్య నిజాంసాగర్**

మూడు నెలల వేతనాలు ఇప్పించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో గంగాధరకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు పోషించుకోవడం ఇబ్బందికరంగా మారిందని వాపోయారు. వేతనాలు రాకపోవడం వల్ల తమ పిల్లల చదువుల ఫీజులు కట్టడం ఇబ్బందిగా ఉందని, ఇల్లు కడవడం కష్టంగా మారిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులు అనారోగ్యాలు గురైతే హాస్పిటల్ హాస్పిటల్లో చూపించుకునేందుకు తమ వద్ద డబ్బులు లేవని తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఇప్పటికైనా తమ మూడు నెలల వేతాలను ఇప్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోకు మొరపెట్టుకున్నారు. వారాంతపు మీటింగ్ ను వారు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు బాలరాజ్, జనార్దన్ రెడ్డి, లతోపాటు మండలం ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బోధన్ లో అదృశ్యమైన బాలుడి ఆచూకీ లభ్యం

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం రాజీవ్ నగర్ తాండకు చెందిన బాలుడు అదృశ్యమైన ఘటన విధితమే.బాలుడు బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఇన్స్టిట్యూట్ లో కోచింగ్ కొరకు వెళ్లి ఇంటికి తిరుగు ముఖం పట్టే క్రమంలో బాలుడు ఇంటికి వెళ్లలేదు.బాలుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం బాలుడి ఆచూకీ లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు మరియు ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు తెలిపారు.

## హిమోఫిలియా అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ మోహిద్

**సూర్య లింగంపేట్**

హేమోఫిలియా సొసైటీ హైదరా బాద్ చాప్టర్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన హేమోఫిలియా అవగాహన సదస్సు హైదరాబాదులోని అబిడ్స్ ఎస్బిఐ కాన్ఫరెన్స్ హాల్లో బుదవారం ఇంటస్ ఫౌండేషన్ వారిచే ఉచిత ఫ్యాక్టర్ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ మోహిద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యులు హాజరు కావడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డా:పామేలా నారాయణ్ ఫిజియోథెరపీ అంశాలపై అవగాహన కల్పించగా డాక్టర్ రాధిక హీమోఫీలియా నిర్వహణపై విలువైన సూచనలు ఇచ్చారు. ఉచిత ఫ్యాక్టర్లు పంపిణి చేసిన ఇంటస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవా దములు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్,సొసైటీ పెద్దలు హేమంత్,రామకృష్ణ పాల్గొనడం జరిగిందన్నారు.

## బ్యాంకుల భద్రతపై మేనేజర్లకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల బ్యాం కుల భద్రతపై బ్యాంకు మేనేజర్లకు, సిబ్బందికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ల ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఏటీఎం కేంద్రాల వద్ద సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలని, బ్యాంకులలో అత్యవసరంగా ఏర్పాటు చేస్తే అలా రం పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని వివరించారు. అనంతరం ప్రజా భద్రతా చట్టం కింద బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేశారు. భద్రత చర్యలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్.ఐ ఆంజనేయులు, బీబీపేట్ ఎస్.ఐ.ప్రభాకర్, దోమ కొండ ఎస్.ఐ. స్రవంతి,సర్కిల్ పరిధిలోని అన్ని మండలాలలో ఉన్న అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు

